

గంభీరావుపేట: సముద్రలింగాపూర్‌లో కేటీఆర్‌కు మద్దతుగా మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు



సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలో ఆసాముల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న చీటి నర్సింగరావు



జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

# పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- ప్రగతిని మరచిపోవద్దు.. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దు
- అభివృద్ధి చేసిన కేటీఆర్‌కు తిరిగి పట్టం కట్టాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- రామన్నకు మద్దతుగా బీఆర్ఎస్ నేతల ప్రచారం



సిరిసిల్ల రూరల్: గండిలచ్చపేటలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు



బస్వాపూర్‌లో బతుకమ్మలు, బోనాలతో ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు, మహిళలు



చిన్నలింగాపూర్‌లో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు

గంభీరావుపేట, నవంబర్ 26: తొమ్మిదిన్నరేళ్లుగా మన ప్రాంతంలో జరిగిన ప్రగతి, మంజూరైన సంక్షేమ పథకాలను మరచి పోకుండా మంత్రి కేటీఆర్‌కు తిరిగి పట్టం కడుదామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. సముద్రలింగాపూర్‌లో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండూరి పాల్గొని మాట్లాడారు. అధికార దాహం కోసం గ్రామాలకు వస్తున్న ప్రతిపక్ష పార్టీల బూటకపు మాటలు నమ్మవద్దన్నారు. పేదల సంక్షేమమే పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి ఆశీర్వదించాలని కోరారు. మంత్రి కేటీఆర్‌ను సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించుకుని మన ప్రాంతాలను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు. అర్హులైన రైతులకు త్వరలో డబ్బులు జమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ, ఉపసర్పంచ్ దేవేంద్రం, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామానుజగౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, జీ రాజు, కే రాజారాం, బొల్లి మహేశ్‌యాదవ్, ఎర్ర ఎల్లాగౌడ్, దొంతగారి శ్రీనివాస్‌గౌడ్, బానోతు గోపీనాయక్, కామిడి సదాశివరెడ్డి, రాకేశ్, మోతె దేవారెడ్డి ఉన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ నేతల ప్రచారం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 26: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నేతల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు 8,31,32,28వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆసాముల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన కేటీఆర్ ప్రత్యేక చొరవతో సిరిసిల్ల నేతన్నల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం కళ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్, సినీ దర్శకుడు ఎల్దండి వేణు (బలగం), బీఆర్ఎస్ నేత దరువు ఎల్లన్న, సామల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రవీందర్, సర్పంచ్ అంకారపు అనిత, ప్రజాప్రతినిధులు

## కారు గుర్తుకే ఓటు వేయాలి

ముస్తాబాద్, నవంబర్ 26: కారు గుర్తుకే ఓటేసి, అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌కు పట్టం కట్టాలని ఎంపీపీ జనగామ శరత్ రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ ఓటర్లకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ సిరిసిల్ల ఖ్యాతిని దేశం నలువైపులా వ్యాప్తిచెందేలా అభివృద్ధి చేసిన మంత్రి కేటీ రామారావు భారీ మోజార్టీ అందించాలని ప్రజలను కోరారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కిషన్‌రావు, సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు బాపురావు, అన్నం రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేరుగు యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, సర్పంచ్ గాండ్ల సుమతి, సెస్ మాజీ డైరెక్టర్ విజయ రామారావు, డాక్టర్ చంద్రశేఖర్ రావు, జెల్ల వెంకటస్వామి, నర్సింగరావు, సంతోష్‌రావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌గౌడ్, చాడ శ్రీనివాస్, చెవుల మల్లేశ్, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

## లక్షకుపైగా మెజార్టీ అందించాలి

సిరిసిల్ల రూరల్, నవంబర్ 26: సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్ లక్షకు పైగా మెజార్టీ అందించాలని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. శనివారం తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట, బస్వాపూర్, పాపయ్యపల్లెలో మంత్రికేటీఆర్ కు మద్దతుగా ప్రచార ర్యాలీలు నిర్వహించగా మహిళలు బతుకమ్మ, బోనాలు, డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పుర్మాణి రాంలింగారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సారే సీఎం అవడం ఖాయమన్నారు. గ్రామంలోని ఓట్లన్నీ గంపగుత్తగా ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచులు నీరటి లక్ష్మి, గొడిశెల నీరజ, నక్క రేవతి, ఎంపీటీసీలు పుర్మాణి కనకలక్ష్మి, ములిగే దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ నేతలు పడిగెల రాజు, నీరటి బాబు, బెల్లె శ్రీనివాస్, కర్నె బాలయ్య, పొన్నం లక్ష్మణ్, బండి దేవేందర్ యాదవ్, పుర్మాణి లక్ష్మారెడ్డి, మోతే మహేశ్, సత్తు వెంకటరెడ్డి, సత్తు రాంరెడ్డి, ప్రశాంత్, బల్లెపు సిద్దన్న, నక్క కొమురయ్య, చెన్నవేని రాములు, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, బూరుగుపల్లి మల్లేశం, గొడిశెల ఎల్లయ్య, శోభన్, దేవయ్య, బాలసాని పరశురాములు, చంద్రమౌళి ఉన్నారు. తంగళ్లపల్లి మండలం బస్వాపూర్, గండిలచ్చపేట, పాపయ్యపల్లెలో మంత్రి కేటీఆర్ మద్దతుగా నిర్వహించిన భారీ ర్యాలీలతో ప్రచారాలు హోరెత్తాయి. గులాబీ జెండలక్క పాటలపై బీఆర్ఎస్ నేతలు నృత్యం చేయడం మరింత జోష్ నింపింది.

## కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ కోరారు. తంగళ్లపల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తంగళ్లపల్లి మండల కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక టీంలుగా ఏర్పడి ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, రవీందర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జంగపల్లి శేఖర్, సల్లంగుల బాలకృష్ణ, క్యారం జగత్, చందు, సద్ద రోజా, సాహెద బేగం, నస్రీన్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రారావు, తాండ్ర రవీందర్‌రావు, నులుగొండ శ్రీనివాస్, కర్నె బాలయ్య, మహేశ్, శోభన్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి ఉన్నారు. తంగళ్లపల్లి మండలం తాడూరు, కస్బెకట్కూర్‌లో డైనమిక్ ఫౌండేషన్ ఇంటింటా ప్రచారం చేశారు. మ్యానిఫెస్టో పత్రాలను అందిస్తూ కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ చైర్మన్ దుబ్బాక రమేశ్, ఎంపీటీసీ బైరి నేని రాము, సభ్యులు దుబ్బాక శ్రీనివాస్, సభ్యులు ఉన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో...

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మంత్రి కేటీఆర్‌ను భారీ మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్య యాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, బీఆర్ఎస్ నేతలు గండ్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, షేక్అలీ, బాలరాజుగౌడ్, మేడుదుల దేవయ్య, తిరుపతినాయక్, బూర నరేశ్‌కుమార్, గుగిల్ల అజయ్, బూర తిరుపతి, ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్అలీ, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.







ముస్తాబాద్: బందనకల్‌లో మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న రజక నాయకులు, ముస్తాబాద్‌లో మున్నూరుకాపు సంఘంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మద్దికుంటలో రామన్న గెలుపు కోసం వీధుల్లో ప్రచారం చేస్తున్న మహిళలు